ఆదివారం 08 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/






విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.


OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ... హైదరాబాద్ సీపీగా మళ్లీ సీవీ ఆనంద్... 2లో


ఎమ్మెల్యే, ఎంపీ కావాలంటే రూ.100 కోట్ల వరకు ఖర్చు పెట్టాలి: జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు 3లో


ఖాళీగా భూమికి తిరిగొచ్చిన స్టార్‌లైనర్.. అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్..? 3లో


ఈ గణేశుడు చాలా కాస్ట్ లీ బాసు.. ఏకంగా రూ. 400కోట్లతో బీమా! 3లో


## అప్పుడు పీసీసీ అధ్యక్షుడుగా..

# ఇప్పుడు సీఎం హోదాలో..

### ఖైరతాబాద్ మహా గణపతికి సీఎం రేవంత్ తొలి పూజ..దర్శనానికి భక్తుల భారులు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: వినాయక చవితి సందడి షురూ అయ్యింది. వాడవాడలా గణపయ్య దర్శనమిస్తున్నాడు గణనాథుడు. గణేష్ నవరాత్రులంటే అందరికి మొదటిగా గుర్తొచ్చే ఖైరతాబాద్ గణనాథుడు ఈసారి శ్రీసప్తముఖ మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమిస్తున్నాడు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో కొలువైన సప్తముఖ మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఇక్కడ గణేశ్ వేడుకలను ప్రారంభించి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి 70 అడుగుల ఎత్తులో వినాయకుడి విగ్రహాన్ని సిద్ధం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వినాయకుడిని దర్శించుకుని తొలి పూజలు నిర్వహించారు. గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి మహాగణపతిని దర్శించుకున్నారు.గత ఏడాది కూడా పీసీసీ అధ్యక్షుడుగా వచ్చానని.. ఈ ఏడాది ముఖ్యమంత్రి హోదా లో రావడం తొలిసారి



అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.70 ఏళ్లుగా భక్తి శ్రద్ధలతో ఖైరతాబాద్ గణేశ్ నవరాత్రి వేడుకలను ఉత్సవ కమిటీ నిర్వహించడం అభినందనీయమన్నారు.అందరి పూజలు, దేవుడి ఆశీస్సులతో వరదల నుంచి బయటపడ్డామని పేర్కొన్నారు.




## ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకత...

# ఏడు ముఖాలు, ఏడు సర్పాలు, 24 చేతులు..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: ఖైరతాబాద్ మహా గణపయ్యకు పూజలు ప్రారంభమయ్యాయి. అయితే..ఒగ్గుడోలు, బోనాలెత్తుకున్న మహిళలతో పద్మశాలీయులంతా ఊరేగింపుగావచ్చి ఖైరతాబాద్ గణేశునికి చేనేత నూలు కండువా, గాయత్రి సమర్పించారు. 70 వసంతాల సందర్భంగా.. ఈ ఏడాది బడా గణేష్ 70 అడుగుల ఎత్తులో కొలువుదీరారు. పది రోజుల పాటు మహా గణపతి భక్తుల పూజలు అందుకోనున్నారు. ఈ నెల 17న ఘనంగా నిమజ్జనోత్సవం నిర్వహించనున్నారు. పూర్తిగా మట్టితో చేసిన ఎకో ఫ్రెండ్లీ బడా గణేష్. గణేశుడి విగ్రహం తయారీ పనులు ఆలస్యంగా ప్రారంభమైనా తక్కువ సమయంలోనే విగ్రహాన్ని ఉత్సవ కమిటీ పూర్తి చేసింది. ఈసారి ఖైరతాబాద్ విగ్రహ తయారీలో 190 మంది కళాకారులు పాల్గొన్నారు. ఈసారి భక్తులకు శ్రీసప్తముఖ మహాశక్తి గణపతిగా దర్శనమిస్తున్నాడు. విగ్రహంలో మొత్తం ఏడు ముఖాలు, ఏడు సర్పాలు, 24 చేతులు ప్రతిష్టించబడ్డాయి. ఇక ఖైరతాబాద్ మహాగణపతికి ఇరువైపులా శ్రీనివాస కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం ప్రతిమలు ఉన్నాయి. అంతే కాకుండా.. బడా గణేష్ విగ్రహ పాదాల చెంత అయోధ్య బాలరాముడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహా గణపతిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. గణపతిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఖైరతాబాద్ కు రానున్నారు. వీరి కోసం ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వర్షంలో భక్తులు తడవకుండా నిర్వాహకులు ప్రత్యేక షెడ్లు కూడా ఏర్పాటు చేశారు. గతేడాది దాదాపు 22 లక్షల మంది భక్తులు బడా గణేష్‌ను దర్శించుకున్నారు. ఈ ఏడాది 30 లక్షల మంది భక్తులు వస్తారని ఉత్సవ్ కమిటీ అంచనా వేస్తోంది.

## రాష్ట్రంలో ఇంకా రెండు రోజులు

# భారీ నుంచి అతి భారీ వర్షాలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల రెండు రోజులు కూడా చాలా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీస్తాయని ప్రకటించింది. ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం ఉత్తర దిశగా కదులుతూ వాయువ్య పరిసర మధ్య బంగాళాఖాతంలో ప్రస్ఫుటమైన అల్పపీడనంగా ఏర్పడిందని ఐఎండీ సంచాలకులు తెలిపారు. దీనికి అనుబంధ ఆవర్తనం సగటు సముద్రమట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఇంకా ఎత్తుకు వెళ్లే కొలదీ నైరుతి దిశకు వంగి ఉందని ఐఎండీ సంచాలకులు పేర్కొన్నారు. ఇది ఉత్తర దిశగా కదులుతూ బలపడి ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరంలోని వాయువ్య బంగాళాఖాతం వద్ద రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తరువాత ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ వచ్చే మూడు రోజులలో గంగెటిక్ పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, ఝార?ండ్ పరిసర ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.ఆయా జిల్లాలకు భారీ వర్షాలకు : మరో వైపు ఈ నెల 9న కుమురం భీం ఆసిఫాబాద్?, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోనూ అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## హైదరాబాద్ జంట జలాశయాలకు

# భారీగా వరద



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: హైదరాబాద్ జంట జలాశయాలు ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్లకు భారీగా వరద పోటెత్తింది. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్ లో ఇన్‌ఫ్లో 1800 క్యూసెక్యులుగా ఉండగా.. హిమాయత్ సాగర్ ఇన్‌ఫ్లో 1400 క్యూసెక్యులుగా ఉంది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు (3.900 టీఎంసీలు) కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1787.95 అడుగుల వరకు చేరుకుంది. అలాగే హిమాయత్ సాగర్ గరిష్ఠ నీటిమట్టం 1763 అగుడులు (2.970 టీఎంసీలు) కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1755.55 అడుగులుగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తి మూసీ నదిలోకి నీరు విడుదల చేశారు. కాగా.. రెండు జలాశయాల గేట్లు ఎత్తడం వల్ల మూసీనదికి భారీగా వరద ప్రవాహం వస్తోంది. దీంతో మూసీ పరిసర ప్రాంతాల్లో ఇరువైపుల నివాసం ఉంటున్న ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

## పారాలింపిక్స్‌లో పతకం సాధించిన

# తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజికు నజరానా

- దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం.. రూ.కోటి నగదు బహుమతి
- వరంగల్ లో 500 గజాల స్థలం..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: పారాలింపిక్స్?లో కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్ దీప్తి జీవాంజిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అంతేకాకుండా. ఆమెకు భారీ నజరానా ప్రకటించారు. దీప్తికి రూ.కోటి నగదు బహుమతితో పాటు.. గ్రూప్-2 ఉద్యోగం, వరంగల్?లో 500 గజాల స్థలం, కోచ్ కు రూ.10లక్షలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే.. పారాలింపిక్స్?లో పార్టిసిపెంట్స్?కు కోచింగ్, ఇతర ప్రోత్సాహం అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పారాలింపిక్స్ మహిళల 400మీటర్ల టీ20 విభాగంలో 20 ఏళ్ల తెలుగు అథ్లెట్ దీప్తి జీవాంజి 55.82 సెకన్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. గతంలో 55.07 సెకన్లతో ప్రపంచ రికార్డు సృష్టించింది.

# ప్రభుత్వానికి.. పార్టీకి వారధిగా పని చేస్తా.. పీసీసీ కొత్త చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పని చేస్తానని పీసీసీ కొత్త చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎన్టీవీతో ప్రత్యేకగా చెప్పారు. పీసీసీలో 60 శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకే వస్తాయని అన్నారు. పీసీసీ బీసీకి ఇస్తే.. పూర్తి వాటా దక్కింది అనుకోమని చెప్పారు. మరోవైపు.. కష్టపడి పనిచేసే వారికి పదవులు వస్తాయని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. తాను 1983 నుండి వివిధ పదవుల్లో పని చేశారని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని



చేస్తున్ననని చెప్పారు. పీసీసీ పదవి కోసం చాలా మంది పోటీ పడ్డారని, కానీ.. తాను పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తిగా ఈ పదవి దక్కిందన్నారు. పార్టీలో తనకున్న గుర్తింపు, పెద్దల వల్లే పీసీసీ పదవి వచ్చిందని తెలిపారు. కార్యకర్తల శ్రమ వల్ల ప్రభుత్వం, పార్టీ నిలబడిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. తన ప్రథమ కర్తవ్యం.. ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పని చేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని.. ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి.. రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే విధంగా పని చేస్తామని చెప్పారు. మరోవైపు.. బీసీలకు ఏ విధంగా న్యాయం చేయాలో వీలైనంత వరకూ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కులం, మతాలకు అతీతంగా పని చేసే పార్టీ. దేశంలో అన్ని సామాజిక వర్గాలను అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బీసీ కులగణన చేస్తాం.. బీసీల వాటా బీసీలకు దక్కాల్సిందేనని తెలిపారు.

# ఆత్మహత్యలకు పాల్పడిన చేనేత కార్మికులు పరిహారం కోసం ఇంకెంతకాలం ఎదురు చూడాలి: కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:సిరిసిల్ల చేనేత కార్మికుల కుటుంబాలు పరిహారం కోసం ఇంకెంత కాలం ఎదురు చూడాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా, 18 మంది ఆత్మహత్యలకు పాల్పడిన చేనేత కార్మికులకు పరిహారం చెల్లించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. ప్రభుత్వం నియమించిన కమిటీ నిష్క్రియంగా ఉండటంతో ఇంకా ఎన్ని చేనేత కుటుంబాలు మౌనంగా బాధపడాలని కేటీఆర్ నిలదీశారు. ఇప్పటి వరకు ఆ కమిటీ నివేదికను సమర్పించలేదని ధ్వజమెత్తారు. బతుకమ్మ, ఇతర



పండుగల కానుకల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో చేనేత కుటుంబాలు నిరాశకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.


**బీఆర్ఎస్ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూత.. సీఎం రేవంత్ సహా ప్రముఖుల సంతాపం**

**అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నెలకొల్పిన గణపతికి తొలి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు**

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 7



# తెలంగాణలో వరద బాధితుల కోసం భారీ విరాళాలు, ఎవరు ఎంతిచ్చారంటే!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకోవడానికి అన్ని కార్పొరేషన్లు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సీఎం రేవంత్ పిలుపుతో రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ముఖ్యమంత్రి సహాయ నిధి కి రూ.2 కోట్ల విరాళం అందజేసింది. కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మరికొందరు అధికారులు సచివాలయానికి వెళ్లి సీఎంను కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విరాళంగా అందించనున్న మొత్తానికిగానూ చెక్కును అందించారు. సీఎం రేవంత్ వారిని అభినందించారు. మిగతా కార్పొరేషన్లు కూడా ఇదే తరహాలో ప్రభుత్వం చేపట్టే సహాయ కార్యక్రమాలకు అండగా నిలవాలని రేవంత్ పిలుపునిచ్చారు.

**జీఎంఆర్ గ్రూపు రూ.2.5 కోట్లు విరాళం**

వరద బాధితులను ఆదుకోవడానికి పలు కంపెనీలు, సంస్థలు తమవంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలను ప్రకటించాయి. జీఎంఆర్ గ్రూపు సంస్థ వరద బాధితులకు సహాయార్థం ఏకంగా రూ. 2.5 కోట్లను విరాళంగా అందజేసింది. విర్చో ల్యాబరేటరీస్ సంస్థ తరఫున కోటి రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కును శుక్రవారం నాడు అందజేశారు. కెమిలాయిడ్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ చైర్మన్ కె.రంగరాజు రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఆ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టిలను కలిసి చెక్కును అందించారు.
శ్రీ చైతన్య విద్యా సంస్థల తరఫున విరాళంగా రూ.1 కోటి చెక్కును అందించారు. ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ ఎండీ రాయల రఘు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కోటి రూపాయల విరాళం అందించారు. అపోలో హాస్పిటల్స్ జేఎండీ సంగీతా రెడ్డి రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఆ మేరకు కోటి రూపాయల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి సహకరించినందుకు ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.


## ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7: ఖైరతాబాద్ మహా గణపతిని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శనివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. సప్తముఖ మహాశక్తి గణపతికి గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం అర్చకులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు దానం నాగేందర్ శ్రీరాముడి విగ్రహాన్ని అందజేశారు. నవరాత్రోత్సవాలకు ఉత్సవ కమిటీతో పాటు పోలీసు శాఖ, జీహెచ్ఎంసీ సకల ఏర్పాట్లు కల్పించాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.


**తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ**

# హైదరాబాద్ సీపీగా మళ్లీ సీవీ ఆనంద్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. తెలంగాణలో పలువురు ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ ప్రస్తుతం తెలంగాణ ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఇప్పుడు ఆయనను హైదరాబాద్ సీపీగా బదిలీ చేశారు. సీవీ ఆనంద్ గతంలోనూ సిటీ పోలీస్ కమిషనర్ గా పనిచేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా 1994 బ్యాచ్‌కు చెందిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని, ఏసీబీ డీజీగా 1997 బ్యాచ్‌కు చెందిన విజయ్ కుమార్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ సిబ్బంది-సంక్షేమం విభాగం అదనపు డీజీగా మహేశ్ భగవత్‌కు, పోలీస్ స్పోర్ట్స్ ఐజీగా రమేశ్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. మహేశ్ భగవత్, రమేశ్ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ బాధ్యతల్లో కొనసాగుతారు.

# ఏపీ సీఎం చంద్రబాబుకు రూ.కోటి చెక్కును అందించిన పవన్‌కల్యాణ్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 7:ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అక్కడ ఏర్పాటు చేసిన వినాయకుడి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. వరద బాధితులకు చేస్తానన్న సాయం కోటి రూపాయల చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. అనంతరం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వినాయక చవితి పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మట్టి గణపతి ప్రతిమకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పూజలు చేశారు. విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి దైవం ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో గడపాలని, విజయాలు సిద్ధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యే పిడుగు హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# దువ్వాడ ఇష్యూలో మరో ట్విస్ట్.. వివాదాస్పద ఇంటిలోకి దివ్వెల మాధురి.. ఉద్రిక్తత



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 7: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారంలో మరో ట్విస్ట్ నెలకొంది. దువ్వాడ వివాదాస్పద ఇంటిలోకి వెళ్లేందుకు గత కొంత కాలంగా ఆయన భార్య దువ్వాడ వాణి, కుమార్తెలు యత్నిస్తున్నారు.. అంతేకాదు.. అక్కడే మకాం పెట్టారు.. గత నెల రోజుల నుంచి ఇంటి బయటే ఆందోళన నిర్వహిస్తూ వస్తున్నారు.. అయితే, ఆ ఇంటిలోకి శనివారం దివ్వెల మాధురి ఎంట్రీ ఇచ్చింది.. దీంతో.. ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.. దివ్వెల మాధురి.. దువ్వాడ శ్రీనివాస్ ఇంటికి చేరుకోవడంతో.. ఇంటి ఆవరణలో నెలరోజులుగా నిరసన తెలుపుతున్న దువ్వాడ భార్య , బిడ్డల ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటిలోకి వెళ్లేందుకు మరోసారి ప్రయత్నించారు.. దీంతో ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంగా ప్రకటించుకున్న ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఇంట్లోకి ప్రవేశించేందుకు వాణికి కోర్టు అనుమతి ఇవ్వగా. వివాధానికి కేంద్ర బిందువైన ఇంటిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ప్రియురాలు మాదురి పేరుతో రిజిస్ట్రేషన్ చేసేసారు. గత నెలరోజులుగా అదే ఇంటి బయట అందోళన చేస్తున్న వాణి , దువ్వాడ కుమార్తులు బందువుల సహాయంతో ఇంటిలొాకి వెల్లె ప్రయత్నం చెస్తున్నారు.కాగా, దువ్వాడ శ్రీనివాస్ ఇంటి వ్యవహారం రచ్చగా మారిన విషయం విదితమే.. దువ్వాడ కుటుంబ వ్యవహారం ఎంతకీ తెగకపోవడంతో.. వైసీపీ అధిష్టానం రంగంలోకి దిగింది.. దువ్వాడకు ఊహించని షాక్ ఇచ్చింది.. టెక్కలి వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పోస్ట్‌ను తప్పించింది.. ఇక, దువ్వాడ శ్రీనివాస్ స్థానంలో పేరాడ తిలక్ ను టెక్కలి వైసీపీ ఇంఛార్జ్‌గా నియమించిన విషయం విదితమే.. అయితే, గత కొద్ది రోజులుగా దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారాలు, దువ్వాడ వారి ఫ్యామిలీ పంచాయతీ ఏపీ రాజకీయాలలో హాట్ టాపిక్‌గా మారింది.. సుదీర్ఘంగా దువ్వాడ శ్రీనివాస్ ఇంటి దగ్గర.. తన పిల్లలతో కలిసి దువ్వాడ వాణి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తుండగా.. ఇప్పుడు ఉన్నట్టుండి దివ్వెల మాధురి ఎంట్రీతో మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

**ఎమ్మెల్యే, ఎంపీ కావాలంటే రూ.100 కోట్ల వరకు ఖర్చు పెట్టాలి**

# జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 7:ఎమ్మెల్యే, ఎంపీ కావాలంటే రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్లు ఖర్చు పెట్టాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... "సంగారెడ్డి జనరల్ (ఎమ్మెల్యే) సీటుకి రూ.50 కోట్లు ఖర్చు పెట్టాలి.. పటాన్‌చెరు ఎమ్మెల్యే సీటుకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టాలి. ఎంపీ సీటుకు కూడా రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్లు ఖర్చు పెట్టాలి. ఇప్పుడు కులాలతో రాజకీయం నడవడం లేదు. పైసలు పెట్టాల్సి వస్తోంది. ఇప్పుడు ఏ కులమో, ఏ మతమో తర్వాత... ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలంటే ఇప్పుడు కోట్లు పెట్టాలి. పైసలకు కులానికి ఇప్పుడు సంబంధం లేదు" అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్ష పదవి కోసం చాలామంది నేతలు పోటీ పడ్డారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. బీసీ నేత మహేశ్ కుమార్ గౌడ్‌కు ఏఐసీసీ పదవిని కట్టబెట్టిందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఆయన అందరినీ కలుపుకొని పోతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలనే మహేశ్ కుమార్‌కు పదవిని ఇచ్చారన్నారు. తానూ పీసీసీ అధ్యక్షుడిని కావాలనుకున్నానని, ఎప్పటికైనా అయి తీరుతానన్నారు. కాంగ్రెస్ చాలా పెద్ద పార్టీ కాబట్టి ఎవరైనా పీసీసీ అధ్యక్షుడు కావొచ్చని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో తాను చాలా సంతోషంగా ఉన్నానన్నారు.

# నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం... 24 గేట్లు ఎత్తిన అధికారులు



**ఇయ్యాల్టి న్యూస్, సాగర్, సెప్టెంబర్ 7:కృష్ణా నది ఇంకా ఉధృతంగానే ప్రవహిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో అధికారులు సాగర్ ప్రాజెక్టులో 24 గేట్లు ఎత్తి 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని శనివారం విడుదల చేశారు. నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.63 లక్షల క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా... ప్రస్తుతం ప్రాజెక్టులో 311.4 టీఎంసీల నీరు ఉంది. మహారాష్ట్ర, కర్ణాటకలో ఇప్పటికీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణా నది పోటెత్తుతోంది.**



**అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి తొలిపూజ నిర్వహిస్తున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్**

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 7

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 08 సెప్టెంబర్ 2024



# అగ్ని-4 క్షిపణి పరీక్ష విజయవంతం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 7: అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ పరీక్షను భారత్ విజయవంతంగా పూర్తి చేసింది. మధ్యస్థ రేంజ్ క్షిపణి అయిన అగ్ని-4ను ఒడిశాలోని చాందీపూర్‌నుంచి ప్రయోగించినట్టు అధికారులు తెలిపారు.భారత న్యూక్లియర్ కమాండ్ అథారిటీలో భాగమైన స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ దీనిని నిర్వహించిందన్నారు. అగ్ని-4తో లక్ష్య పరిధి మరింత పెరిగింది. 4 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఇది ఛేదిస్తుంది. 20 మీటర్ల పొడవున్న ఈ క్షిపణి వెయ్యి కేజీల పేలోడ్‌ను మోసుకుపోగలదు




# ఈ గణేశుడు చాలా కాస్ట్ లీ బాసు..

- ఏకంగా రూ. 400కోట్లతో బీమా!
- దేశవ్యాప్తంగా ఘనంగా గణేశ్ చతుర్థి వేడుకలు
- స్పెషల్ అట్రాక్షన్‌గా ముంబైలోని జీఎస్‌బీ సేవా మండల్ మహాగణపతి
- ఈసారి విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని 66 కేజీల బంగారం, 325 కేజీల వెండి ఆభరణాలతో అలంకరణ



ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, సెప్టెంబర్ 7: దేశవ్యాప్తంగా గణేశ్ చతుర్థి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎక్కడ చూసిన వినాయకుడి మండపాలు దర్శనమిస్తున్నాయి. వివిధ రూపాల్లో వినాయకుడు కనువిందు చేస్తున్నాడు. అందరూ భక్తి శ్రద్ధలతో లంబోదరుడిని కొలుస్తున్నారు. అయితే, ఈసారి కూడా వినాయక వేడుకల్లో ముంబైలోని జీఎస్‌బీ సేవా మండల్ మహాగణపతి విగ్రహం వార్తల్లో నిలిచింది. దేశంలోనే సంపన్న గణపతిగా పేరొందిన ఈ లంబోదరుడి ఉత్సవాల కోసం నిర్వాహకులు ఈ ఏడాది ఏకంగా రూ. 400 కోట్లతో బీమా చేయించారు. దీనికి కారణంగా ఈ వినాయకుడిని భారీగా పసిడి, వెండి నగలతో అలంరించడమే. ముంబై శివారు ప్రాంతమైన మాతుంగాలో ఈ కాస్ట్ లీ గణేశుడిని ప్రతిష్ఠించడం జరుగుతోంది. ఇలా గత ఏడు దశాబ్దాలుగా జీఎస్‌బీ సేవామండల్ వినాయక వేడుకలను ఎంతో ప్రత్యేకంగా నిర్వహిస్తూ వస్తోంది. ఈసారి 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండపంలోని లంబోదరుడిని ఏకంగా 66 కేజీల బంగారం, 325 కేజీల వెండి ఆభరణాలతో అలంకరించడం జరిగింది. అందుకే ముందుజాగ్రత్తగా ఈ ఉత్సవాలకు రూ. 400.58 కోట్లతో బీమా చేయించామని నిర్వాహకులు ప్రముఖ మీడియా ఏజెన్సీతో చెప్పారు. 2023లో కూడా ఈ గణేశ్ మండపానికి రూ. 360.40 కోట్లకు బీమా తీసుకోవడం జాతీయ స్థాయిలో మీడియా దృష్టిని ఆకర్షించింది. ఇక మండపంలో భద్రతా చర్యల్లో భాగంగా ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు నిర్వాహకులు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిజిటల్ లైవ్ సేవలు, క్యూఆర్ కోడ్ వంటి వాటిని అందుబాటులో ఉంచారు. ఇవాల్టి నుంచి ఈ నెల 11 వరకు ఐదు రోజుల పాటు ఈ సంపన్న గణేశుడి వేడుకలను నిర్వహించనున్నారు.

# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస.. ఆరుగురు మృతి



ఇయ్యాల్టి న్యూస్, ఇంఫాల్, సెప్టెంబర్ 7: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. జిరిబామ్ జిల్లాలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ఉదయం ఓ వ్యక్తిని నిద్రలోనే కాల్చి చంపారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాల్పులు కూడా చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మరో ఐదుగురు సాయుధులు ప్రాణాలు కోల్పోయినట్లు మణిపూర్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు చూరాచాంద్‌పూర్‌లో మిలిటెంట్లకు చెందిన మూడు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశాయి. బిష్ణుపూర్ జిల్లాలో రాకెట్ దాడులను ఇక్కడ్నుంచే చేపట్టినట్లు తెలుస్తోంది.రాకెట్ దాడుల్లో ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తొలి రాకెట్ దాడి తెల్లవారుజామున 4.30 గంటలకు ట్రోంగ్లావ్‌బిలో చోటు చేసుకుంది. ఈ దాడిలో రెండు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రెండో దాడి మ. 3 గంటలకు మొయిరంగ్‌లోని మాజీ సీఎం మైరెంబమ్ కొయిరెంగ్ నివాస ఆవరణలో జరిగింది. రాకెట్‌కు అమర్చిన బాంబులు పేలడంతో వృద్ధుడు మృతి చెందాడు. ఈ పరిణామాల నేపథ్యంలో చూరాచాంద్‌పూర్‌లోని మువాల్‌సంగ్, లైకా మువాల్సు గ్రామాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మూడు బంకర్లను కూల్చేశారు పోలీసులు.

# ఖాళీగా భూమికి తిరిగొచ్చిన స్టార్‌లైనర్.. అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7: ప్రముఖ సంస్థ బోయింగ్ చేపట్టిన తొలి అంతరిక్ష మానవసహిత ప్రయోగం అర్ధంతరంగా ముగిసిపోయింది. వ్యోమగాములను తీసుకుని అంతరిక్షంలోకి వెళ్లిన వ్యోమనౌకకు పలు సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. దీంతో వ్యోమగాములను అక్కడే వదిలేసి ఖాళీ క్యాప్సుల్ కిందకు రావాల్సి వచ్చింది. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక భూమిని చేరుకుంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా ఈ ఏడాది జూన్‌లో ప్రయోగాత్మకంగా ఈ పరీక్ష చేపట్టింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా ఈ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ జూన్ 5న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగు రావాల్సి ఉండగా.. స్టార్‌లైనర్‌లోని థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ వల్ల సాంకేతిక సమస్యలు వచ్చాయి. దీనిని సరిచేసే క్రమంలోనే వ్యోమగాముల తిరుగు ప్రయాణం లేట్ అవుతుంది. ఇక, సాంకేతిక సమస్యను పరిష్కరించిన బోయింగ్.. వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు స్టార్‌లైనర్ సురక్షితమేనని చెప్పుకొచ్చింది. కానీ, నాసా అందుకు ఒప్పుకోకపోవడంతో.. స్టార్‌లైనర్ ఖాళీగా తిరిగి వచ్చింది. అంతరిక్ష కేంద్రం నుంచి బయల్దేరిన ఆరు గంటల తర్వాత న్యూ మెక్సికోలోని వైట్ శాండ్స్ స్పేస్ హార్బర్‌లో ఈ క్యాప్సుల్ సురక్షితంగా ల్యాండ్ అయింది. వ్యోమగాముల కోసం స్పేస్ ఎక్స్ వ్యోమనౌకను రెడీ చేస్తోంది. దీంతో మరికొన్ని నెలల పాటు సునీతా, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సిందే. స్పెక్స్ క్రూ-9 మిషన్‌లో భాగంగా ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్‌ను నాసా ఐఎస్ఎస్‌కు పంపించే ఛాన్స్ ఉంది. ఈ సెప్టెంబరులోనే ప్రయోగం ఉండొచ్చని తెలుస్తుంది. ఈ వ్యోమనౌకతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సునీత విలియమ్స్, విల్‌మోర్‌ను భూమీ పైకి తీసుకురావాలని నాసా భావిస్తుంది.

# మూడు కుటుంబాలు కాశ్మీర్‌ని దోచుకున్నాయి.. అమిత్ షా అటాక్



ఇయ్యాల్టి న్యూస్, జమ్మూ, సెప్టెంబర్ 7: జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న బీజేపీ మేనిఫెస్టోని రిలీజ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్సీ-కాంగ్రెస్ కూటమి వేర్పాటువాదులను, ఉగ్రవాద సానుభూతిపరులను విడుదల చేయాలని కోరుతూ జమ్మూ కాశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.జమ్మూ కాశ్మీర్ బహిరంగ ర్యాలీలో ప్రసంగించిన అమిత్ షా.. ఎన్సీ, కాంగ్రెస్ రాళ్లు రువ్వే వారిని విడుదల చేయాలని కోరుకుంటున్నాయని మండిపడ్డారు. వారు రాజౌరీ, పూంచ్‌లలో ఉగ్రవాదాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కి ఇబ్బంది కలిగించే వారిని మేము జైలులో పెడితే, వారు ఎల్‌ఓసీ వద్ద ఉగ్రవాదాన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నారని, దీని వల్ల ఎవరు ప్రయోజనం పొందుతారు..? అని ప్రశ్నించారు.

### ఆహా ఏమి రోమాంటిక్ ఫీల్..!

# గర్ల్‌ఫ్రెండ్‌తో డేట్‌కి వెళ్తే పెయిడ్ లీవ్.. ఎక్కడంటే..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7: పాశ్చాత్య పోకడలతో మన దేశంలోనూ డేటింగ్ కల్చర్ ఎక్కువైందని చెప్పొచ్చు. అయితే భారత్ కంటే.. విదేశీ దేశాల్లోనే ఈ డేటింగ్ కల్చర్ కామన్‌గా ఉంటుంది. ఉద్యోగం నుంచి కాస్త వీలు దొరికినప్పుడల్లా చాలామంది వ్యక్తులు తమ గర్ల్‌ఫ్రెండ్‌తో డేట్‌కు వెళ్తుంటారు. అలాగే డేటింగ్ బిజీలో పడిపోయి.. తరచూ ఉద్యోగాలకు సెలవు పెట్టేవారు కూడా లేకపోలేదు. అందుకే ఈ తలనొప్పి ఎందుకనుకుందో.? ఏంటో.? ఏకంగా థాయిలాండ్‌లోనే ఓ కంపెనీ తమ సిబ్బంది కోసం వినూత్నంగా ఆలోచించింది. వివరాల్లోకి వెళ్తే.. థాయ్‌లాండ్‌కి చెందిన మార్కెటింగ్ ఏజెన్సీ వైట్‌లైన్ గ్రూప్ తమ ఉద్యోగులకు ‘టిండర్ లీవ్’ను ప్రకటించింది. గర్ల్‌ఫ్రెండ్‌తో డేట్‌కి వెళ్లేందుకు ఉద్యోగులకు చెల్లింపులతో కూడుకున్న సెలవులను ఇస్తున్నట్టు తెలిపింది. ఈ లీవ్స్‌ను ఉద్యోగులు జూలై నుంచి డిసెంబర్ మధ్య ఏ సమయంలోనైనా వాడుకోవచ్చునని సదరు కంపెనీ పేర్కొంది. ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఈ సరికొత్త ‘టిండర్ లీవ్’ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అయితే ఆ కంపెనీ మాత్రం టిండర్ లీవ్ పేరిట ఎన్ని రోజులు సెలవులు కేటాయించిందన్న విషయాన్ని మాత్రం చెప్పలేదు. ఇక ఈ సెలవు కోసం దరఖాస్తు చేసుకునే ఉద్యోగులు ఒక వారం ముందుగా సమాచారం ఇవ్వాలట. ఇక సంస్థ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయంతో ఉద్యోగులు తమ పనిలో మరింత మెరుగ్గా రాణిస్తారని నిర్వాహకులు భావిస్తున్నారు. ఏదైతేనేం ప్రస్తుతం ఈ టిండర్ లీవ్ టాపిక్ మాత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

### ఫిర్యాదు చేయడమే పాపమైంది..

# దారుణం... మహిళను కొట్టి, గుండు గీయించి..!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 7: ఉత్తరప్రదేశ్‌లో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ ఫిర్యాదు చేయడమే పాపమైంది. ఓ మహిళను అందరూ చూస్తుండగానే చావబాది, శిరో ముండనం చేయించారు. ఈ దారుణ ఘటన కన్నౌజ్‌లో వెలుగు చూసింది. తన మేనల్లుడు లైంగికంగా వేధిస్తున్నాడని ఓ మహిళ ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెను దారుణంగా కొట్టి, తలకు గుండు చేయించారు కుటుంబసభ్యులు. పైగా వీడియో తీసి సోషల్ మీడియోలో షేర్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణానికి ఒడిగట్టిన మహిళ భర్తతో సహా ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ సంఘటన సెప్టెంబర్ 3న జరిగింది. అయితే ఈ వీడియో ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఫుటేజీలో చేతులు, కాళ్లు కట్టి ఉన్న మహిళను కర్రతో పదే పదే కొట్టారు. ఆపై దుర్భాషలాడుతూ హింసించారు. కుటుంబసభ్యులు అందరు కలిసి ఆమెకు గుండు గీయించారు. తన మేనల్లుడు రాజనాథ్ తనను కొంత కాలంగా వేధిస్తున్నాడని ఆ మహిళ పేర్కొంది. ఆమె ఫిర్యాదు చేసేందుకు అతని ఇంటికి వెళ్లగా, ఆమె భర్త, అతని కుటుంబ సభ్యులు ఆమెపై దాడికి దిగారు. తల క్షౌరము చేసి, కర్రలతో కొట్టారు.ఇందుకు సంబంధించి వైరల్ అవుతున్న వీడియోను గుర్తించిన పోలీసులు విచారణ చేపట్టారు. మహిళను కొట్టిన వ్యక్తి ఆమె భర్తగా గుర్తించామని పోలీసులు తెలిపారు. అతనితోపాటు ఆరుగురిని అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కనౌజ్ పోలీసు సూపరింటెండెంట్ అమిత్ కుమార్ ఆనంద్ తెలిపారు.

# లిక్కర్ పాలసీ ద్వారా పార్టీకి ప్రయోజనం చేకూరాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు: సీబీఐ




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 7: మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పాత్ర ఉందని, కొత్త మద్యం విధానం ద్వారా తమ పార్టీకి ప్రయోజనం చేకూరాలని ఆయన డిమాండ్ చేశారని సీబీఐ సంచలన ఆరోపణలు చేసింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించి సీబీఐ దర్యాప్తు ముగిసింది. ఛార్జిషీట్‌లో కీలక విషయాలను వెల్లడించింది. ఎక్సైజ్ పాలసీని రూపొందించడం మొదలు, అమలు చేయాలనే అంశం వరకు జరిగిన నేరపూరిత కుట్రలో కేజ్రీవాల్ భాగస్వామి అని అందులో పేర్కొంది. ప్రతి అంశంలో ముఖ్యమంత్రి ప్రమేయం ఉన్నట్లు తెలిపింది. తమ పార్టీకి ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంలో భాగంగానే ఈ పాలసీని రూపొందించారని, అందుకే కేజ్రీవాల్ సన్నిహితుడు, ఆమ్ ఆద్మీ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఇంఛార్జ్ విజయ్ నాయర్ పలువురు వాటాదారులను కలిసినట్లు సీబీఐ తన చార్జిషీట్ లో తెలిపింది. వారు చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడ్డారని పేర్కొంది.మద్యం పాలసీ కుంభకోణం ద్వారా ఆర్జించిన మొత్తాన్ని హవాలా మార్గంలో తరలించినట్లు తెలిపింది. మరో ఇద్దరు నిందితులు వినోద్ చౌహాన్, ఆశిష్ మాథుర్ ద్వారా అక్రమంగా తరలించినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొంది. కేజ్రీవాల్ ఆదేశాల మేరకు గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ధనాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ వినియోగించినట్లు పేర్కొంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించింది. కాగా, ఈ చార్జిషీట్ దాఖలుతో ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ముగిసినట్టయింది.

### ‘డ్రాగన్’ డ్రోన్‌లతో రష్యాపై ఉక్రెయిన్ నిప్పుల వర్షం

# డేంజరస్ ‘థర్మైట్’ బాంబులతో అటాక్?!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 7: ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. నిత్యం క్షిపణి దాడులతో మాస్కో దళాలు కీవ్‌ను వణికిస్తుండగా, డ్రోన్ల దండుతో ఉక్రెయిన్ గట్టిగా ప్రతిఘటిస్తోంది. తాజాగా రష్యా ఆక్రమిత ప్రదేశాల్లో డ్రాగన్ డ్రోన్లతో థర్మైట్ బాంబులను జారవిడుస్తున్న దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖర్కీవ్ ప్రాంతంలోని రష్యా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ ఇటీవల డ్రోన్ దాడులకు పాల్పడింది. చాలా తక్కువ ఎత్తులో నుంచి ఓ డ్రాగన్ డ్రోన్ నిప్పుల వర్షం కురిపించింది. డ్రోన్లను థర్మైట్ బాంబులను అమర్చి జారవిడిచారు. దీంతో వందలాది చెట్లు కాలి బూడిదయ్యాయి. రష్యా మిలిటరీకి చెందిన కొన్ని వాహనాలు కూడా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఎప్పుడు జరిగిందో తెలియదు. ఖోర్న్ గ్రూప్ పేరుతో ఉన్న టెలిగ్రామ్ ఛానల్‌తో ఈ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం ఇవి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఆయుధంగా థర్మైట్ బాంబులను పిలుస్తారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
ఆదివారం 08 సెప్టెంబర్ 2024



చూసి ముర్వాలే

# ఓటీటీలోకి రవితేజ 'మిస్టర్ బచ్చన్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' . 'నామ్ తో సునా హెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షాక్, మిరపకాయ్ వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంచనాలను అందుకోలేకపోయింది. ఫస్ట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకోవడమే కాకుండా.. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యింది ఈ చిత్రం.ఇదిలావుంటే ఈ సినిమా విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.




# మిల్కీ బ్యూటీ కాదు.. హాట్ బ్యూటీ..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ స్టార్ హీరో విజయ్ వర్మతో లవ్ ట్రాక్ నడుపుతోందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాను ఇప్పుడే మ్యారేజ్ చేసుకునే మూడ్‌లో లేనని. ఇప్పుడే చేసుకోవడం లేదంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఈ మిల్క్ బ్యూటీ హాట్ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి



స్విమ్ సూట్లో ...

# శ్రేయా ధన్వంతరి హాట్‌గా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: హీరోయిన్ శ్రేయా ధన్వంతరి ఈస్ట్ ఆఫ్రికాలోని టాంజానియాలో ఉన్నారు. బికినీ, స్విమ్ సూట్ ఫోటో షూట్లతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు



# లంగా ఓణీలో అప్సరా రాణి... గ్లామర్ షోతో సర్‌ప్రైజ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: హీరోయిన్ అప్సరా రాణి అంటే రామ్ గోపాల్ వర్మ హీరోయిన్ అని ముద్ర పడింది. ఆమె కూడా గ్లామర్ షోతో ఎప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తారు. 'రాచరికం'లో 'టిక్కు టిక్కు'లో లంగా వోణీలో సర్‌ప్రైజ్ చేశారు.

# ట్రెడిషనల్ వేర్‌లో యాంకర్ శ్రీముఖి..

## అదిరేటి ఫోజులతో ఆకట్టుకుంటూ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: బుల్లితెర రాములమ్మ సంప్రదాయ దుస్తుల్లో అందాల కనువిందు చేసింది. లంగావోణీలో అందంగా ముస్తాబైన ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ వినాయక చవితి శుభాకాంక్షలు చెప్పింది.



# హెూటల్‌లో అడ్డంగా దొరికిపోయిన రాజ్ తరుణ్..

## మాల్వీ మల్హోత్రా.. వీడియో బయటపెట్టిన లావణ్య



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: టాలీవుడ్ కథానాయకుడు రాజ్ తరుణ్ %-% తన మాజీ ప్రేయసి లావణ్యల గొడవ హైదరాబాద్‌లో సరిపోలే అన్నట్లు ముంబై వరకు వెళ్ళింది. ముంబైలోని ఒక ప్రైవేట్ హెూటల్‌లో రాజ్ తరుణ్, హీరోయిన్ మాల్వీ మల్హోత్రా కలిసి ఉంటున్నారనే విషయాన్ని తెలుసుకున్న లావణ్య నేరుగా ఆ రూమ్‌లోకి వెళ్లి వాళ్ళిద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఇక మాల్వీ మల్హోత్రా కలిసి రాజ్ తరుణ్ ఉన్న వీడియోని సోషల్ మీడియా ద్వారా పంచుకుంది లావణ్య. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంతకుముందు లావణ్య రూమ్‌లోకి ఎంటర్ అవ్వగానే ఆమెని చూసిన మాల్వీ మల్హోత్రా ఒక్కసారిగా షాక్ కి గురైంది, రాజ్ తరుణ్ కూడా కాస్త టెన్షన్ కి గురయ్యాడు. ఆ తర్వాత లావణ్య మాల్వీ ని అడ్డమైన బూతులు తిడుతూ నా రాజ్ ని వదిలేయ్, మాది 12 ఏళ్ళ రిలేషన్ షిప్ అంటూ మాల్వీ మల్హోత్రా ని కొట్టే ప్రయత్నం చేసింది. అయితే ఈ విషయంపై ముంబై పోలీసులను రాజ్ తరుణ్ సంప్రదించగా.. ఈ విషయాన్ని మీరే పరిష్కరించుకోండని పోలీసులు చెప్పినట్లు తెలుస్తుంది.మరోవైపు లావణ్య కేసులో రాజ్ తరుణ్‌పై తాజాగా ఛార్జ్‌షీట్ దాఖలు అయింది. రాజ్ తరుణ్ తనని మోసం చేశాడంటూ అతని ప్రేయసి లావణ్య పోలీసులకు కంప్లయింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి వదిలేసి వెళ్లిపోయాడని లావణ్య నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అయితే ఈ కేసుకు సంబంధించి కొత్త మలుపు తీసుకుంది. దీనిపై విచారణ జరుపుతున్న పోలీసులు రాజ్‌తరుణ్‌ను నిందితుడిగా చేర్చి, ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. రాజ్ తరుణ్ %-% లావణ్య కలిసి పదేళ్లు ఒకే ఇంట్లో ఉన్నారని.. లావణ్య చెబుతున్న ఆరోపణల్లో నిజం ఉన్నట్లు దానికి సంబంధించి ఆమె ఇంటి వద్ద సాక్ష్యాలు కూడా సేకరించామని పోలీసులు తమ ప్రాథమిక విచారణలో తెలిపారు. ఈ కేసు విషయంలో లావణ్య చెప్తున్నదాంట్లో వాస్తవాలు ఉన్నాయని నార్సింగి పోలీసులు నిర్ధారించారు.

# ఎన్టీఆర్ 'దేవర' నుంచి సాలీడ్ అప్‌డేట్..

## సరికొత్త పోస్టర్‌తో.. ఫ్యాన్స్‌కు పూనకాలే

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 7: యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ 'దేవర'. సెప్టెంబర్ 27న ఈ మూవీ తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ బాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాలను మొదలుపెట్టింది. ఇప్పటికే మూడు పాటలను విడుదల చేసింది. ఈ పాటలకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.విడుదలకు మరో మూడు వారాలే సమయం ఉండడంతో ట్రైలర్ ఎప్పుడు విడుదల చేస్తారా అని చర్చ జరుగుతుండగా తాజాగా చిత్ర బృందం సాలీడ్ అప్డేట్ ఇచ్చింది. ట్రైలర్ విడుదల తేదీని చెప్పేసింది. సెప్టెంబర్ 10న ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది.

ట్రైలర్ నిడివి దాదాపుగా 2 నిమిషాల 45 సెకన్లు ఉండనుందని, ముంబైలో భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహకాలు చేస్తుందని టాక్. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ ద్వారానే జాన్వీ కపూర్ టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తోంది. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తుండగా ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు.





PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : RR RATHNA, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.